

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 17 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 4

# ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- రాష్ట్ర, జిల్లా సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు
- నిరంతరం పర్యవేక్షణ
- టెలీకాన్ఫిరెన్స్ లో పోలీసు అధికారులతో పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. టెలికాన్ఫిరెన్స్ లో పోలీస్ అధికారులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు



మిగతా 2 లో...



## వైరా మున్సిపాలిటీ...
# అభివృద్ధి బాధ్యత నాదే
### ఉపముఖ్యమంత్రి భట్టి

- మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతా..

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి :** వైరా మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతానని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం వైరా పురపాలక మొదటి మహిళా చైర్ పర్సన్ గా డాక్టర్ కాపా చంద్రకళని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే ఓటు తో పాటు ఇండిపెండెంట్ కౌన్సిలర్ కూడా చంద్రకళకే చెయ్ ఎత్తారు. ఉప చైర్మన్ గా కట్ల సంతోష్ ని కూడా అంతే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చంద్రకళ ఎన్నికైన వెంటనే పట్టణంలో భార్యగా ర్యాలీ నిర్వహించిన అనంతరం, ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ, తాజా అధ్యక్షులు దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణతో కలసి మదిర వెళ్లారు. అక్కడ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిశారు. కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన చంద్రకళకు బట్టి అభినందనలు తెలియజేశారు. సమర్థవంతంగా పనిచేసి రాజకీయంగా మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తన మీద నమ్మకంతో ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అన్ని విధాలుగా తానే అభివృద్ధి చేస్తానని రాష్ట్రంలోనే మోడ్రన్ పట్టణంగా వైరా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని వాగ్దాలను నెరవేరుస్తానని అన్నారు. అధికంగా వైరాకి నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో అగ్రగామిక నిలుపుతానని తెలిపారు ఆయనతోపాటు లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కాప మురలీకృష్ణ 20వ వార్డు అభ్యర్థి ఉండు వరలక్ష్మి ఆమె భర్త డాక్టర్ శ్యాంబాబు 4వవార్డు కౌన్సిలర్ నిమ్మ తోట శ్రావణి, కాంగ్రెస్ నాయకుడు వేముల రత్నాకర్ నార్పనేనిపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి తదితరులున్నారు



# చైర్ పర్సన్ పదవి డాక్టర్ కి.. వైస్ చైర్మన్ పదవి యువ నాయకుడికి..

- ప్రజా సేవలో ఒకరు.. పార్టీని నమ్ముకున్నది మరొకరు..
- ఆ ఇద్దరు నాయకుల పదవులను ముందే చెప్పిన ప్రజా జ్యోతి
- వర్గ విభేదాలు ఉన్నా.. ఎమ్మెల్యే మార్క్ చూపించారు



2 లో...

# మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

- చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నిక
- హాజరైన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క.. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగం



**మధిర ప్రజాజ్యోతి :** మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని

మిగతా 2 లో...

## పట్టుదలతో దివ్యాంగులు
# అన్ని రంగాలలో రాణించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత
- రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి ఎంపికైన దివ్యాంగ విద్యార్థుల బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగ విద్యార్థులు అన్ని క్రీడా విభాగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దివ్యాంగ చిన్నారుల రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా నుండి వివిధ క్రీడా విభాగాలలో ఎంపికైన దివ్యాంగ విద్యార్థుల బృందానికి సోమవారం

మిగతా 2 లో...

## ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలాని, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని,అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు.అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.స్థానిక వినియోగానికి, ఇందిరమ్మ ఇళ్లకు తప్పనిసరిగా తెలంగాణ లోని అధికారిక మైనింగ్ నిబంధనలు అనుసరించిన ఇసుకను ఉపయోగించాలని కాంట్రాక్టర్లకు, స్థానికులకు సూచించారు.

## పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. వారి బస్సు ప్రయాణానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మ స్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని,ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని అన్నారు.హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్రస్థాయి దివ్యాంగ చిన్నారుల ఆటల పోటీలకు ఖమ్మం జిల్లా తరుపున అండర్14, అండర్ 16 విభాగంలో 20 మంది వివిధ పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో మానసిక వైకల్యం, అంధత్వం, బధిరత్వం, శారీరక అంగవైకల్యం మొదలగు కేటగిరీలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తారని వివరించారు.జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బాజోజు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది దివ్యాంగ చిన్నారుల బృందానికి సహాయకులుగా ఐదుగురు ఐఆర్పిలు, ఇద్దరూ స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఇద్దరు కేర్ గివర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్ళుతున్నారని వెల్లడించారు. క్రీడా పోటీలలో పథకాలు సాధించి విజేతలుగా నిలవాలని, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ మనోధైర్యం కల్పించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, ఇన్చార్జి డిఈవో శ్రీనివాసరావు, ఎఎస్పి భాను ప్రకాష్, డిఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

(మొదటి పేజీ తరువాయి...)

తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.

**ముందుగా అభినందనల వెల్లువ**

అంతకుముందు, మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.

**ప్రమాణ స్వీకారం.. ఎక్స్ అఫీషియో ఓటు**

ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు.

**అభివృద్ధికి బాటలు వేస్తాం: భట్టి**

ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# చైర్ పర్సన్ పదవి డాక్టర్ కి.. వైస్ చైర్మన్ పదవి యువ నాయకుడికి..

- ప్రజా సేవలో ఒకరు.. పార్టీని నమ్ముకున్నది మరొకరు..
- ఆ ఇద్దరు నాయకుల పదవులను ముందే చెప్పిన ప్రజా జ్యోతి
- వర్గ విభేదాలు ఉన్నా.. ఎమ్మెల్యే మార్క్ చూపించారు



**ఖమ్మం వైరా ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన 20 మంది కౌన్సిలర్లు సోమవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణం చేశారు. అనంతరం గంట గ్యాప్ తర్వాత కాంగ్రెస్ కౌన్సిలర్లంతా చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత డాక్టర్ కాపా చంద్రకళని నాలుగో వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి, 20వ వార్డు కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి బలపరిచారు. వైస్ చైర్మన్ గా కట్ల సంతోషిని 9వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి, 16వ వార్డు కౌన్సిలర్ రాసబంటి బలరామయ్య బలపరిచారు. డాక్టర్ కాపా చంద్రకళని చైర్ పర్సన్ గా, కట్ల సంతోష్ని వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఎమ్మెల్యే, ఒక ఇండిపెండెంట్ చేతులెత్తి బలపరిచారు. బిఆర్ఎస్ 6, సిపిఎం 1 మొత్తం ఏడు మంది కౌన్సిలర్ ఉన్నారు మాదినేని సునీత సిపిఎం కౌన్సిలర్ కృష్ణని చైర్మన్ అభ్యర్థిగా బలపరిచారు. చైర్మన్ ఎవరు, వైస్ చైర్మన్ ఎవరు అనేదానిపై గత మూడు రోజులుగా జరిగిన ఉత్కంఠకు తెరపడింది. ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల నిర్వహణ జరుగుతున్నంత సేపు ఉత్కంఠంగా సాగింది కాంగ్రెస్ ఎవరిని నియమిస్తుందోనని, ఒక దశలో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది చైర్మన్ ఉప చైర్మన్ ఎవరిని వరిస్తుందోనన్న, ఉత్కంఠ రెండు గంటలు సాగింది. అయితే చైర్మన్ రేస్ లో ఉన్న బొర్ర ఉమాదేవి రెండుసార్లు తన సీట్లో నుంచి లేచి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ ఎన్నిక ప్రక్రియ వాయిదా వేయాలని సూచిస్తున్నట్లు చెప్పారు. మాట్లాడి వాయిదా వేయాలని చెప్పారు. అయినప్పటికీ ఎమ్మెల్యే ఎన్నిక ప్రక్రియ పూర్తి చేశారు. అయితే ఎన్నికల నిబంధన ప్రకారం పార్టీ అధ్యక్షులు చెబితే ఎన్నిక ఆపడం జరగదు, అధికారుల చేతుల్లో ఉంటుంది ఉంటుంది కాబట్టి, అందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, లేదా కలెక్టర్ ఆదేశాలు ఉంటే ఎన్నికలను వాయిదావేసే అవకాశం ఉంటుంది. ఎన్నిక పూర్తయ్యే వరకు ఉమాదేవి అసహనంగా కనిపించారు. బొర్ర వర్గానికి అన్యాయం జరిగినట్టుగా ఆ వర్గ శ్రేణులు అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా ఖమ్మం ఆర్డీవో, వైరా మున్సిపల్ కమిషనర్ నిర్వహించారు. ఆర్డీవో రాజ్యాంగ నిబంధనలను కౌన్సిలర్లకు ముందుగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విప్పు జారీ చేసిందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ఆ పార్టీ అధ్యక్షుడు విప్ జారీ అధికారం ఇచ్చినట్టుగా తెలిపారు. ఇతర పార్టీల నుండి విప్పు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చెయ్యి ఎత్తితే మాండేట్ మీద గెలిచారు కాబట్టి, విప్పు జారీ అయిన మూడు రోజుల్లో వాళ్ళ గెలుపు నియామకం రద్దవుతుందని తెలియజేశారు. విప్పు గురించి చెప్తున్నంతసేపు ఆల్ మొత్తం పిన్ డ్రాప్ సైలెంట్ గా మారింది. ఇష్టం లేని కౌన్సిలర్లు కూడా అనివార్యంగా అందరూ చేతులెత్తారు. ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో ఎమ్మెల్యే ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నిక ప్రక్రియ పూర్తికాగానే, తాజా, మాజీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళని, వైస్ చైర్మన్ కట్ల సంతోషిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, వైరా పట్టణాన్ని సుందరీ కరణ చేస్తానని చెప్పారు. ఉపముఖ్యమంత్రి సహకారంతో అధిక నిధులు తెస్తానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని తెలిపారు. వైరా సీఐ వెంకటకృష్ణ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.

## ముస్లిం లీగ్ ఐ యు ఎం ఎల్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలిగా సయ్యద్ ఫర్వీన్ సుల్తానా నియామకం

- జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ముస్లిం లీగ్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలుగా సయ్యద్ ఫర్వీన్ సుల్తానాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా నియమించారు.ఖమ్మం పట్టణానికి చెందిన సయ్యద్ ఫర్వీన్ సుల్తానా ప్రస్తుతం ఎల్ ఎల్ బి ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.రాజకీయాలపై ఆసక్తి, విద్యారంగ సమస్యలపై పోరాటం చేయాలనే తపన, విద్యార్థులకు అండగా ఉండాలని బలమైన కోరికతో, ముస్లిం లీగ్ పార్టీలో తాను చేరుతున్నట్టు తెలియజేశారు.తన ఎంపికకు కృషిచేసిన ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ మహమ్మద్ షకిల్ కి,అదేవిధంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా , జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం గారికి, యూత్ నాయకులు హానీఫ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి అదేవిధంగా ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేసి బలమైన శక్తిగా ఈ జిల్లాలో నిలుపుతారని ఆమె పేర్కొన్నారు.

## కనుల పండుగగా స్వామి వారి కళ్యాణం

**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి స్వామివారి కళ్యాణం దేవాదాయ శాఖ,ఆలయ ధర్మకర్త ప ర్సాపట్టాభిరామారావు ఆధ్వర్యంలో ఎంతో కనుల పండుగ నిర్వహించారు. ముందుగా గేటు కారేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామివారిని, అమ్మవాలను పెళ్ళికొడుకు, పెళ్ళికూతురులుగా తయారుచేసి పల్లకి సేవలో గ్రామం నుంచి శివాలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం రాత్రి సమయంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణం పరస పవన్ కుమార్ కావ్య,పరస రఘు అనూష,లకావత్ బాసు నాయక్ రాధ,మాలోతు కిషన్ శారద, అమరగాని జనార్ధన్ రజని దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణపు తంతు మొత్తం ఆలయ పూజారి వలివేటి సురేంద్ర శర్మ, ఉదయశర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు.



కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సతీమణి లలిత, కూతురు చందన లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, కారేపల్లి సర్పంచ్ మేదర టోని, పోలంపల్లి సర్పంచ్ ధారావత్ హేమలత, భాగ్యనగర్ సర్పంచ్ భానోత్ హీరలాల్, ఉసిరికాయపల్లి సర్పంచ్ గుగులోతు లక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త సురేంద్ర మనియార్, ఎమ్మెల్యే పి ఏ రవీందర్, ఆలయ సిబ్బంది పరసా సాయి, కృష్ణ,సాయిన్ని నరసింహారావు, నూకల నాగేశ్వరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వైరా మండ లం గన్నవరం గ్రామం నుండి కిన్నెర రాణి, తనకు ఇందిరమ్మ ఇంటికి సంబంధించి మొదటి విడత డబ్బులు జమ అయినట్లు, తదుపరి విడతల డబ్బులు జమకాలేదని,ఇప్పించుటకు కోరగా, హౌజింగ్ పిడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మ ంచుకొండ , కోయ చిల క గ్రామ రైతులు, తమకు రఘునాధపాలెం మండలం,మంచుకొండ,కోయచిలక రెవెన్యూ శివాయిగూడెం పరిధిలో గల సర్వే నెంబర్లు 174, 175, 362, 364/92 లలో గల స్వంత వ్యవసాయ భూముకు, వైకుంఠ దామ ం, డంపింగ్ యార్డు లకు వెళ్లే దారిని, అట్టి భూమితో సంబంధం లేని వ్యక్తి నిరోధిస్తున్నట్లు, తమకు న్యాయం చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.కొనిజర్ల నుండి సయ్యద్ లాల్ బి కొనిజర్ల మండలం,గుండ్రాతిమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 421,/1 లూలో 2 ఎకరాల భూమి తన పేరున ఉన్నట్టు, అట్టి భూమిలో 1 ఎకరం తన పెద్ద అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు, మిగిలిన ఎకరం భూమిని తన చిన్న అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయాలని మీ సేవ కేంద్రానికి వెళ్ళగా, అట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపిస్తుందని, అట్టి దానిని పిఓపి నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ గోపాలపురం గ్రామం నుండి ఎస్.కె. రజియా, తనకు ఇల్లు లేదని, భర్త ఆక్సిడెంట్ అయి, ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు చేయగా,హౌజింగ్ పిడి కి పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలబడుతుంది

- రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర వేశారు
- మున్సిపల్ చైర్మన్ గా సామినేని సుజాత ఎన్నిక అభినందనీయం
- డిప్యూటీ సీఎం కి కృతజ్ఞతలు తెలిపిన- సూర్యదేవర కోటేశ్వరరావు



**మధిర ప్రజా జ్యోతి:** మధిర పట్టణ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చిరస్మరణీయమని,బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలబడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు స్పష్టం చేశారు.సోమవారం మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువు తీరింది.మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా 4వ వార్డు ఇల్లందులపాడు గ్రామానికి చెందిన సామినేని సుజాత రామనాథంని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,నూతన పాలకవర్గ సభ్యులు ఎన్నిక చేయటం పట్ల డిప్యూటీ సీఎం కి,సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ఇది ప్రజల ఆమోద ముద్ర అని,ఇది రాజకీయ గెలుపు మాత్రమే కాదని,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని అయన స్పష్టం చేశారు.గడిచిన రెండేళ్లలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిర ను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

## తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీరోలు
- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే ఘటన



**తిరుమలాయపాలెం 16 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)** తిరుమలాయపాలెం మండలంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. మండలంలోని బీరోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి స్ఫూర్తిదాయక చర్య చేపట్టారు.అదే బ్యాచ్‌కు చెందిన నక్కల మల్లికార్జున్ మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న మల్లికార్జున్ ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు.దీంతో 2006–2007 పదో తరగతి బ్యాచ్ స్నేహితులంతా కలిసి రూ.50,000 నగదును జమ చేసి, మృతి చెందిన స్నేహితుడి కుమార్తెకు అందజేశారు. చిన్నారికి విద్యాభ్యాసం కొనసాగించేందుకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడిన స్నేహితులు, "స్నేహం అంటే కష్టసమయంలో అండగా నిలవడం. మల్లికార్జున్ మనతో లేడు కానీ, అతని కుటుంబానికి మా సహాయం ఎప్పటికీ ఉంటుంది" అని తెలిపారు.మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదర్యాన్ని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. వారి ఈ సేవా భావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఘనంగా సంతులాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి :** లంబాడి సంక్షేమ సంస్కృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి మండల కేంద్రంలో బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మండల కేంద్రమైన కారేపల్లి లో ఉపాధ్యాయులు కేలోతు రాములు నాయక్ ఇంటి ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంతూ సేవాలాల్ మహారాజ్ కు తీర్థ ప్రసాదాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మేదరి టోనీ, ఎస్ఐ బైరు గోపి, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, మాజీ సొసైటీ సభ్యుడు అడ్డగోడ ఐలయ్య హాజరైనారు వీరు మాట్లాడుతూ సంతోష్ సేవాలాల్ మహారాజ్ మానవ మనుగడకు, మానవ సమానత్వానికి, సోదర భావానికి ప్రతికని, ఏదైనా కష్టపడి పనిచేసి సాధించాలి, దేశాభివృద్ధికి కృషి చేయాలని వారన్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేదరి టోనిని బంజారా నాయకురాళ్లు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేలోత్ రాములుతో పాటు పలువురు సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కల్లూరు మున్సిపాలిటీ హస్తం దే

- చైర్మన్ గా ధారావత్ మోహన్ నాయక్
- వైస్ చైర్మన్ గా శీలం కోటేశ్వరి







**కల్లూరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :**కల్లూరు మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ ప్రమాణస్వీకారం చైర్మన్ – వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల అధికారి ఖమ్మం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ ఎన్నిక ప్రక్రియ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గెలుపొందిన 20 వార్డుల కౌన్సిలర్ల లలో 13 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, 7 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మెజారిటీ కాంగ్రెస్ కౌన్సిలర్ల ఓటింగ్ తో హనుమా తండా గ్రామానికి చెందిన ధారావత్ మోహన్ నాయక్, గోపాలదేవా బోయినపల్లి గ్రామానికి చెందిన శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి వైస్ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. తొలి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు పాలకవర్గం సభ్యులు తో కలిసి కల్లూరు పట్టణ అభివృద్ధిలో భాగమైన వేళ ప్రజలు, కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రామ దుర్గారెడ్డి మేనేజర్ నంది శెట్టి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్సీ లో కాయకల్ప బృందం క్షేత్ర స్థాయి పరిశీలన





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సోమవారం కాయకల్ప బృందం పరిశీలించింది. కాయకల్ప ఇంటర్నల్ అసిస్టెంట్ డాక్టర్.ముక్కంటేశ్వరరావు బృందం ఆకస్మికంగా పరిశీలించింది. హస్పిటల్ లోని పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనీఖీ చేశారు. రోగులకు అందుతున్న ఆహారం నాణ్యత ను పరిశీలించారు. రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ... ఎన్ని రకాల మందులు ఉన్నాయి. ఎంత మందికి అందిస్తున్నారు. ప్రతీ రోజు ఓపీ ఎంతంటుంది. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ లో పారిశుద్ధ్యం ను పరిసరాలు తిరిగి పరిశీలించారు. అనంతరం వైద్యాధికారులతో ప్రత్యేక –సమావేశం ను నిర్వహించారు. కాయకల్ప కు అవసరమైన సౌకర్యాలు గురించి చర్చించారు. వైద్య సేవల పట సంతృప్తిని వ్యకం చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కె.రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ అభినందనలు : మధుబాబు







**సత్తుపల్లి ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మొహమ్మద్ కమల్ పాషా సతీమణి రెహనాభాగం, వైస్ చైర్పర్సన్ గా బొంతు సుమలత ఎన్నిక కావడం పట్ల గంగారం అభివృద్ధి ప్రదాత మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి రెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) అభినందనలు తెలియజేశారు. పారదర్శకంగా ఎన్నిక కావడం,ఎన్నో సంవత్సరాల నుండి కష్టకాలంలో కూడా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వెన్నంటే ఉండి,అన్ని సమయాల్లో, అన్ని విధాల్లో తోడుగా ఉంటూ పార్టీని నమ్ముకొని తన సతీమణి గెలవటం మున్సిపాలిటీ చైర్పర్సన్ గా ఎన్నిక కావడం,ఎంతో అదృష్టమని, వారి సహృదయంతో సముచితమైన స్థానం కల్పించడం సమాజానికి ఆదర్శంగా ఉందని అన్నారు. ఎక్కడ ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా కష్టపడ్డ వారికి ఫలితం అందించడంలో శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కృషి విశేషం అన్నారు. పట్టణ ప్రజలకు మంచి పరిపాలన అందించి, మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా బేగం

- వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత









**సత్తుపల్లి ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ఎన్నుకొని సోమవారం ప్రమాణ స్వీకారం చేపించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో గెలుపొందిన అభ్యర్థులను ఆయా అవార్డు అభ్యర్థులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం,ఎలక్షన్ కమిషనర్ సమక్షంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మహమ్మద్ కమల్ పాషా వారి సతీమణి మహమ్మద్ రెహానా బేగం ఎన్నుకున్నారు. వైస్ చైర్ పర్సన్ గా బొంతు సుమలతను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు మైనారిటీ వర్గానికి సముచితమైన స్థానం ఎవరూ కల్పించలేదని, గత బిఆర్ ఎస్ పాలనలో కూడా అవకాశం ఇవ్వలేదని, తమ అధికార వచ్చిన వెంటనే తమ శైలిని మారిపోతున్న ఈ కాలపు నేతలలో కాకుండా తమ వెంట ఉండి అన్ని కష్ట కాలంలో నిలబడిన, వారికి వారిని గుర్తు పెట్టుకొని ఉన్నతమైన స్థానాన్ని అందించామని కాంగ్రెస్ పాలనలతోనే సముచితస్థానం కల్పించామని అన్నారు. సత్తుపల్లి చరిత్రలోనే రెండు పదవులు మహిళలు కలిగి ఉండటం ఒక రికార్డు అని, కష్టపడిన వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని తెలియజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే మహిళలతోనే సాధ్యమవుతుందని, ఎటువంటి ఒత్తిడి లేకుండా వారికి పదవులు ఇచ్చామని అన్నారు. పట్టణ ప్రజలకు సముచిత న్యాయం అందించి,ఉత్తమమైన పాలన ఇవ్వాలని తెలియజేశారు.

## వైరాలో పోరాడి ఓడిన బిఆర్ఎస్ కుటమి

- కట్టా రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగినప్పటికీ.. కాంగ్రెస్ గాలికి కారుకి బ్రేక్..



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:** వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ 16 సీట్లలో పోటీ చేసి ఆరు సీట్లు గెలుపొందింది. ఒక సీటు ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు పలికి, సిపిఎం పార్టీ కి నాలుగు ఇస్తే మూడిట్లో పోటీ చేసి 18 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు ఇచ్చారు. ఒకటి గెలిచారు.15 వార్డు సిపిఐ అభ్యర్థి నల్లమోతు శైలజ గెలుపొందారు. రాంపూర్ రోశయ్య ప్రత్యర్థి కావడంతో పోటీ తీవ్రతరంగ ఉన్నప్పటికీ శైలజ గెల్ పొందటం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థి రాజ్యలక్ష్మి గెలిస్తే, చైర్ పర్సన్ రేసులో ఉండటంతో అదే స్థాయిలో డబ్బు కూడా విపరీతంగా ఖర్చు చేసినప్పటికీ ఆయన 18 ఓట్ల తేడాతో ఓడిపోయారు. రామపూడి రోశయ్యకు చుక్క ఎదురయింది. అవార్డులో కూటమి ప్రభావం స్పష్టంగా కనిపించింది. టిఆర్ఎస్ సీపీఎం సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద పోరాడతామని అన్నారు భవిష్యత్తులో ప్రజలతో మమేకమై పనిచేస్తామని చెప్పారు బొంతు రాంబాబు బిఆర్ఎస్ నాయకుడు లకావత్తు గిరిబాబు విషయాలను వివరించారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:** గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అమ్మగూడెం "పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి సూచించారు. మండలం లోని అమ్మగూడెం లో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణాకి శం ఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. దీనికి తోడు అధికారులతో పాటు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పంచాయతీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. మండలం లో అమ్మగూడెం ను ఆ ద ర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పం చాయతీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్ వేణు. వార్డు సభ్యులు భవాని, "కళ్యాణి. గ్రామ పెద్దలు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు: సత్యం. అడపాల రవీందర్, సురేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజలకు ధన్యవాదములు

- చైర్మన్ అనిత




**ఖమ్మం రూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పోకబత్తిని అనిత ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా అత్యధిక మెజారటీతో నన్ను గెలిపించిన 23వ వార్డు ప్రజలకు నాపై నమ్మకంతో నన్ను చైర్ పర్సన్ పదవి అవకాశం కల్పించిన పెద్దలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నా ఎన్నికను ఆమోదించి సహకరించిన నాతోటి విజేతలకు నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలకు బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులకూ ప్రతీ ఒక్కరికీ పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను ఈ పదవిని అలంకారంలా కాకుండా భాద్యతగా భావిస్తున్నాను. నేను రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రాకున్న నిరుపేద సాధారణ మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను చాలా దగ్గరుండి చూశాను. నాకు ప్రజలిచ్చిన ఈ సదవకాశాన్ని శక్తివంచన లేకుండా మన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడి అభివృద్ధి చెందిన ఖమ్మం పట్టణానికి దీటుగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమం రాయితీలను రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ డంపింగ్ యార్డు తదితర అన్ని పనులు విజయవంతంగా కృషి చేయడానికి తాను అందుబాటులో ఉంటానని ఏదులాపురం మున్సిపాలిటీకి కృషి చేస్తానని భారత రాజ్యాంగం బద్దంగా నాకు ఈ అవకాశం దక్కిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో కృషి చేస్తానని పోకబత్తిని అనిత అన్నారు.